మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## తెలంగాణ ఐదేండ్లు వెనక్కి..

- కాంగ్రెస్ పరిపాలన చేయలేదు..
- మీడియా సమావేశంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పరిపాలన చేయలేదని., సుమారు 7లక్షల కోట్ల అప్పులో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించలేదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జితేందర్‌రెడ్డి మాట్లాడారు. గెలుపోటములు రాజకీయంలో సహజమేనని తన కొడుకు మిథున్‌రెడ్డి సుమారు 20వేల ఓటర్ల వరకు సాధించాడని, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు మార్పు కోరుకున్నారని, బీఆర్ఎస్ వొద్దనుకున్నారని కేసీఆర్‌కు సెలవు చెప్పాలని నిర్ణయించుకున్నారని అందుకు నిదర్శనమే ఈ ఫలితాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ వచ్చే అవకాశం లేనందునా, తెలంగాణలో కాంగ్రెస్ హామీలను నెరవేర్చడం సాధ్యంకాదన్నారు. కాంగ్రెస్ అంటే స్కాంలు, మాఫియాలు, బెల్ట్ షాపుల దందా ఉంటుందన్నారు. బీజేపీలో నాయకత్వ మార్పులు చోటు చేసుకోవడంతో రాష్ట్రంలో పట్టుకోల్పోయినట్లు వెల్లడించారు. బీజేపీ అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ను పక్కన పెట్టడంతో క్రమంగా కాంగ్రెస్ చేతిలోకి వెళ్లిపోయిందని చెప్పారు. యువకులు బండి సంజయ్ నాయకత్వాన్ని కోరుకున్నారని బండి వల్ల పార్టీకి పెద్ద ఎత్తున హైప్ వచ్చిందన్నారు. బీజేపీనుంచి బండి సంజయ్ ను తప్పించడంతో ప్రజలకు ఆల్టర్నేటివ్ లేక కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని పేర్కొన్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కారు వస్తేనే సమన్యాయం జరుగుతుందన్నారు. 2024లో కేంద్రంలో మోడీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వమే వస్తుందని, ఇటీవల 3రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన విజయాలే అందుకు నిదర్శనమన్నారు. సమావేశంలో బీజేపీ మహబూబ్‌నగర్ అభ్యర్థి మిథున్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, ప్రేమేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పారదర్శక పాలన అందిస్తాం...

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 04 ప్రభాతవార్త :** ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లువేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అరాచక పాలన, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాలవారు చురుగ్గా పనిచేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పారదర్శక పాలన అందిస్తుందన్నారు. ఎన్నకల్లో ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటినుంచి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించవచ్చుని, వ్యాపారాలు చేసుకోవచ్చుని తెలిపారు. సమావేశంలో మాజీ టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, రాములు యాదవ్, బండ సునీల్, బాలస్వామి, ఫహీం పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

**వీపనగండ్ల,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** డిసెంబర్ 3న జరిగిన అసెంబ్లీ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ తర్వాత కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు 28981 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని అన్ని గ్రామాలలో విజయోత్సవ సంబరాలు సోమవారం చేసుకోవడం జరిగింది.వీపనగండ్ల లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీరయ్య యాదవ్,రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.కల్వరాల గ్రామంలో వెంకటరాజా,చక్ర వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నరసింహ,ఎండి అఖిల్,మధుగని నరసింహ ఆధ్వర్యంలో బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు.మండల కేంద్రంలోని అన్ని గ్రామాల కన్నా కాంగ్రెస్ పార్టీకి 735 ఆధిక్యతను ఇచ్చిన కల్వరాల గ్రామ ప్రజలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు అని గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు.



కల్వరాళ్ల గ్రామంలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాల

## ముడా డైరెక్టర్ పదవికి ప్రీతం రాజీనామా..

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) డెరెక్టర్ పదవికి రాజీనామా చేసినట్లు జడ్చర్ల ముడా డైరెక్టర్ ప్రీతం తెలిపారు. తన వ్యక్తిగత కారణలతోపాటు జడ్చర్ల బీఆర్ ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఓడిపోవడం తనను చాలా బాధించిందని, ఆయన ఓటమిని జీర్ణించుకోలేక రాజీనామా చేస్తున్నట్లు జడ్చర్లకు చెందిన ప్రీతం ప్రకటించారు. ఈమేరకు రాజీనామా పత్రాన్ని మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లోని ఇన్‌వార్డ్ సెక్షన్‌లో అందజేసినట్లు పేర్కొన్నారు.



రాజీనామా పత్రాన్ని చూపుతున్న ప్రీతం

## ఘనంగా ఘంటసాల జయంతి..

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 04 ప్రభాతవార్త :** తెలుగు సినిమా సంగీత దర్శకుడు, నేపథ్య గాయకుడు, ఘంటసాల జన్మత: వచ్చిన గంభీరమైన స్వరంతో, తెలుగు సినీ సంగీతము ఒక విభిన్నమైన వ్యక్తిత్వాన్ని సంతరించుకున్నాడని, ఘంటసాల తెలుగు సినిమా తొలి తరం నేపథ్య గాయకులలో ఒకరని కొనియాడారు. బాదేపల్లి పట్టణంలో సోమవారం రోజు సంస్కార భారతీయ ఆధ్వర్యంలో ఘంటసాల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఘంటసాల మధుర గీతాలు జ్ఞాపకం చేసుకుని ఆయన మధుర జ్ఞాపకాలు పాటల్లో మానసిక ఆనందాన్ని పొందారు. కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ సభ్యులు మంజు, శోభారాణి, బాలమణి, పద్మ, లక్ష్మి, సుష్మ, సుమతి, మనిషా, శ్రీదేవి, మంజుల సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ సభ్యులు పాల్గొన్నారు.




# ఒక్క గంట కరెంటు ఆగినా వెంటాడుతాం..!

**మిగిలిన రైతు రుణమాఫీని వారం రోజుల్లో పూర్తి చేయాలి**

**కాంగ్రెస్ పాలనలో ప్రజలు మోస పోయామనే విషయం తెలుస్తుంది**

**సంవత్సర కాలం నుండి ఓ వ్యక్తి పార్టీలో ఉండి అబద్దాలను నిజాలుగా ప్రచారం**

**నా ఓటమి కాదు కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోవడం కలచివేసింది**

**వనపర్తిలో 100 ఏండ్ల భవిష్యత్తు అభివృద్ధిని ఎవరూ చెరపలేరూ**

**మీడియా సమావేశంలో మాజి మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 4,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అనేక తప్పుడూ వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిందని..అందులో ఉండే కష్ట నష్టాలు నాలుగైదు నెలల్లోనే ప్రజలకు తెలుస్తాయని,రైతులకు ఒక్క గంట కరంటు ఆగినా వెంటాడి,వేటాడుతామని మాజి వ్యవసాయ శాఖ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు.సోమవారం వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నా ఓటమి నన్ను బాధపెట్టలేదని..నేను ఎట్టి పరిస్థితుల్లో కుంగిపోనని.కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోవడం బాగా కలచివేసిందని..అలా జరిగి ఉండాల్సింది కాదని అన్నారు. రాష్ట్ర సాధనలో ఎలాంటి పాత్ర లేనివారు 10 ఏండ్ల తరువాత ఒక మంచి ఇందిరా గాంధీ,రాహుల్ గాంధీ,ఎందరో సీఎం అభ్యర్థులు కూడా ఓడిపోయారని.ఓడిపోయామని ఎక్కడికి వెళ్లనని,ఇక్కడే ఉంటా..గ్రామాల్లో తిరుగుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగరేస్తామని తెలిపారు. నన్ను మరిపించడం ఎవరి తరం కాదని..నాలుగు ఐదు సార్లు ఉన్నావాళ్లు కూడా చేయలేని పనిని నేను చేశానని.100 ఏండ్ల తరువాత పారుతున్న కాల్వలు..పండుతున్న పంట పొలాలు,కనిపిస్తున్న విద్యాసంస్థలు,ఏదుల రిజర్వాయర్,మార్కెట్ యార్డు మమ్మల్ని గుర్తు చేస్తాయని అన్నారు.వనపర్తి నియోజకవర్గంలో మనసు పెట్టి చేసిన అభివృద్ధి 100 ఏండ్ల భవిష్యత్తు కు సంబంధించిన పని అది ప్రజల కండ్ల ముందు ఉన్నదని పేర్కొన్నారు. సంవత్సర కాలం నుండి ఓ వ్యక్తి పార్టీలో ఉండి అబద్దాలను నిజాలుగా ప్రచారం చేశారని,అతని నిజ స్వరూపం త్వరలోనే ప్రజలకు తెలుస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చినప్పుడు అందులో ఉండే కష్ట నష్టాలు తెలుస్తాయని,ఆచరణ సాధ్యం కానీ హామీలను కాంగ్రెస్ వాళ్లు ఇవ్వడం జరిగిందని..కాంగ్రెస్ పాలనలో ప్రజలు మోసపోయాము అనే విషయం తెలుసుకోవడానికి ఎక్కువ సమయం పట్టిదని విమర్శించారు.నాలుగు ఐదు నెలలో ప్రజలకు నిజం తెలుస్తుందని,ప్రజలకు అర్థం అయ్యే వరకు జరిగే నష్టం మొత్తం జరిగిపోతుందన్నారు.ప్రజలకు ఏం చేస్తారు అని చెప్పకుండా వ్యక్తిగత కక్షలతో ఉన్న వారు విజయాలను సాధించలేరని, గుడ్డిగా వ్యతిరేకించడం మాకు తెలియదని.హుందాగా రాజకీయాలు చేసినామని తెలిపారు.ఫలితాలను సమీక్షించుకుంటామని.. ప్రజల కోణం తెలుసుకొని..భవిష్యత్ కార్యాచరణతో ముందుకు వెళతామని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్ర గా చేసిన నా మీద బాధ్యత ఉండే 90 శాతం రైతు రుణమాఫీ చేసినామని,రైతుబంధు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంటే ఎన్నికలు ఉన్నాయని కాంగ్రెస్ రైతుబంధు ఇవ్వాలని,ప్రభుత్వం ఆలోచిస్తుంటే ఎన్నికలు ఉన్నాయని కాంగ్రెస్ రైతుబంధు ఇవ్వకుండా ఆపివేశారని మండిపడ్డారు.యాసంగి సీజన్ ఎన్నికల కోసం ఆగదని..75 లక్షల మంది రైతుల తరుపున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ.15 వేలు ఇవ్వాలని,మిగిలిన రైతు రుణమాఫీని వారం రోజుల్లో పూర్తి చేయాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రిగా డిమాండ్ చేస్తున్నానని అన్నారు.మిగిలిన రైతు బంధు వెంటనే రైతులకు అందజేయాలన్నారు. నియోజకవర్గంలో పార్టీ కోసం పని చేసిన అన్ని స్థాయిల తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర సహకార యూనియన్ సభ్యులు తిరుమల మహేష్, జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి,మున్సిపాలిటీ చైర్మన్ గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా శిక్షణ తరగతుల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి,గౌని బుచ్చారెడ్డి,కౌన్సిలర్లు,ఆయా మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు,ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ప్రజలకు అందుబాటులోనే ఉంటా:బిజెపి నేత మిథున్‌రెడ్డి

**కాంగ్రెస్ హామీలను నిలబెట్టుకోవాలి : బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 04 ప్రభాతవార్త :** గెలుపు ఓటముల తో సంబంధం లేకుండా, పాలమూరు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటానని మహబూబ్‌నగర్ బిజెపి అభ్యర్థి ఏపి మిథున్‌రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తన గెలుపు కోసం సైనికుల్లా పనిచేసిన ప్రతి కార్యకర్తకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొంది యన్నం శ్రీనివాస్‌రెడ్డికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఇంకా చాలా రాజకీయ భవిష్యత్తు ఉందని పాలమూరు ప్రజల సేవ కోసమే అంకితం చేస్తానని చెప్పారు. అందరిని కలుపుకొని ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి బంపర్ మెజార్టీ పొందిందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్‌లో అవినీతి అక్రమాలు భూకబ్జాలపై ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి దృష్టి పెట్టాలని కబ్జాలకు గురైన చెరువులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికితీసి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని కోరారు.

**కాంగ్రెస్ చేతులెత్తేస్తుంది...**

తెలంగాణలో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ వచ్చినప్పటికి అధికారం చేపట్టడంలో విఫలం చెందుతుందని, హామీలను అమలు చేయలేదని మాజీ ఎంపి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు జితెందర్‌రెడ్డి పేర్కొన్నారు. సుమారు 7లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న తెలంగాణను గట్టెక్కించడం సాధ్యం కాదని, కర్ణాటకలో చేతులెత్తేసినట్లుగానే ఇక్కడ కూడా అదే జరుగుతుందని జోస్యం చెప్పారు. తన కొడుకు మిథున్‌రెడ్డికి సహకరించిన కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులకు, ఓటువేసిన ఓటర్లందరికి కృతజ్ఞతలు తెలిపారు. గెలుపోటములతో సంబంధం లేకుండా తాను గత 27 సంవత్సరాలుగా పాలమూరులోనే ప్రజలకు అందుబాటులోనే ఉంటున్నట్లు స్పష్టం చేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న మిథున్‌రెడ్డి

## జడ్చర్లలో డబుల్ బెడ్రూం వద్ద ఉద్రిక్తత..



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** జడ్చర్లలోని ఎర్రగుట్ట వద్ద తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. సోమవారం ఉదయం నుంచే ఎవరికి వారే ప్రభుత్వ తాళాలు పగులగొట్టి తమ సొంత తాళాలు వేసుకున్నారు. ఏం జరుగుతుందో తెలిసే లోపే గుంపులు గుంపులుగా డబుల్ బెడ్రూం ఇండ్ల వద్దకు చేరుకున్నారు. ఇది తమ ఇల్లు పట్టా కూడా ఉందంటూ కొందరు, మా ప్లాటు పోయింది కాబట్టి మాకు ఇల్లు ఇవ్వాలని మరొకరు, మాకు ఇల్లు లేదంటూ మరికొందరు, పలానా నాయకుడికి డబ్బులు ఇచ్చామంటూ ఇంకొందరు ఇలా ఎవరికి వారే తమ సొంత నిర్ణయాలతో రెండు పడకల గదుల ఇండ్లకు తాళాలు వేసుకోవడం జడ్చర్లలో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. పోలీసులు రంగప్రవేశం చేయడంతో గొడవ సద్దుమనిగింది. ఇలా ఇష్టారీతిగా దౌర్జన్యానికి పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పోలీసులు, ప్రభుత్వ నిర్ణయానుసారం కేటాయిస్తారని పోలీసులు తెలుపడంతో అక్కడి నుంచి మెల్లగా జారుకున్నారు. అయితే బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు కొంత మంది ప్రజలను రెచ్చగొట్టి ఇండ్ల వద్దకు పంపించినట్లు పలువురు బాధితులు మీడియాకు చెబుతున్నారు. ఏదిఏమైనా అటు అధికారులు, ఇటు ప్రభుత్వం సమన్వయంతో అర్హులకు ఇండ్లను కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



ఎర్రగుట్ట డబుల్ బెడ్రూంలవద్ద ఉద్రిక్తత

## ఆభరణాల తొలగింపుతో ముగిసిన బ్రహ్మోత్సవాలు..

**కొనసాగుతున్న జాతర.. కాంచనగుహకు పోటెత్తిన భక్తజనం**

**చిన్నచింతకుంట,డిసెంబరు 04 ప్రభాతవార్త:**పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. నవంబర్ 12 నుంచి ప్రారంభమైన శ్రీ కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలు 29 వరకు కొనసాగనుండగా వ్యాపారస్తుల వినతి మేరకు డిసెంబర్ 4 వరకు పొడిగింపు చేశారు. దీనిలో భాగంగా సోమవారం స్వామివారి ఆభరణాలను ప్రధాన అర్చకులు వెంకటేశ్వరాచార్యులు తొలగించి ఆలయ అధికారులకు అప్పగించారు. స్వామివారి ప్రధానాలయంలో ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో ఆభరణాలను లెక్కించి పెట్టెలో భద్రపరిచారు.అక్కడి నుండి ప్రధానమెట్ల మీదుగా స్వామివారి ఆభరణాల పెట్టెను తలపై ఉంచుకుని మంగళవాయిద్యాల నడుమ కొండ దిగువకు తీసుకొచ్చారు. అక్కడి నుండి పోలీసుల బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనంలో స్వామివారి ఆభరణాలను ఆత్మకూరులోని ఎస్‌బిఐ బ్యాంకులో ప్రత్యేక లాకర్లో భద్రపరిచారు. స్వామివారి జాతర నెల రోజుల పాటు జరగనుంది. బ్రహ్మోత్సవాలు ముగిసిన జాతరకు పల్లె ప్రాంతాల నుంచి భారీగా తరలివస్తారు. స్వామిని దర్శించుకున్న అనంతరం జాతరలో తమకు ఇష్టమైన వస్తువులను కొనుగోళ్లు చేస్తారు. ఈ జాతరలో కాల్చిన మాంసం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. పట్టణ, పల్లె ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులు స్వామి దర్శించుకుని అనంతరం జాతర మైదానం వెలుపల ఉన్న మాంసం దుకాణాలలో కాల్చిన మాంసాన్ని రుచి చూస్తారు. ఆభరణాల తొలగింపు కార్యక్రమంలో దేవాదాయశాఖ ఈఎఫ్ఓ రంగనాథ్, దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తజనం....**

శ్రీ కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలు ముగియనుండడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. సువర్ణ భూషితుడైన శ్రీ కురుమూర్తి స్వామిని చూసి తరించేందుకు భక్తులు కొండ దిగువ నుంచి ప్రధాన మెట్లమీదుగా స్వామివారి సన్నిధి వరకు బారులు తీసి కురుమన్న స్వామిని దర్శించుకున్నారు. భక్తుల గోవింద నామస్మరణతో కాంచన గుహ పులకించింది. జాతర మైదానంలోని వ్యాపార దుకాణాలు యాత్రికులతో సందడిగా మారాయి.



స్వామివారి దర్శనానికి క్యూలో నిల్చున్న భక్తులు



స్వామివారి ఆభరణాలను బ్యాంకుకు తరలిస్తున్న దృశ్యం



స్వామివారి ఆభరణాలను లెక్కిస్తున్న దృశ్యం

## ప్రతి రౌండ్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధిక్యం..

**నా గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు**

**అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు**

**పంతం నెగ్గించుకున్న చల్లా వెంకట్రామిరెడ్డి**

**అలంపూర్,డిసెంబరు 04 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ చల్లా వెంకటరాంరెడ్డి బలపరిచిన టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడుని తన పంతం నెగ్గించుకుని విజయం సాధించారు. అలంపూర్ నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి మూడోసారి తన బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో 30,457 ఓట్లు సాధించి గెలిపించుకుని విజయం సాధించారు. 2004లో అలంపూర్ నియోజకవర్గంలో మొదటిసారి చల్లా వెంకట్రామిరెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఓటీచేసి గెలిచారు. ఆ తర్వాత అలంపూర్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో చల్లా వెంకటరామిరెడ్డికి అవకాశం లేక పోవడంతో తను బలపరిచిన అభ్యర్థి వి.ఎం అబ్రహాంను అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగింది. ఆ తర్వాత చల్లా వెంకటరామరెడ్డి మరో వ్యక్తికి అవకాశం



- మిగతా2లో..

## చట్టసభల్లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలి

**బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బురుగుపల్లి కృష్ణయాదవ్ డిమాండ్**



**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 04 ప్రభాతవార్త :** పార్లమెంటులో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభలలో రిజర్వేషన్లు కల్పించాలని బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బురుగు పల్లి కృష్ణయాదవ్ ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌర స్తాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరంతరం బిసినని బిసి భజన చేసే ప్రధాని నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్ర స్తుత నడుస్తున్న పార్లమెంట్ సమా వేశాల్లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. చట్ట సభలలో బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, డిమాండ్ చేశారు. త్వరలో చేపట్టబోయే దేశ జనాభా గణనలో బిసి కుల గణన చేపట్టాలని, కేంద్రంలో మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించి, క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని, లేనిఎడల బిసిసేన ఆధ్వర్యంలో పార్లమెంటును ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిసిసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు సెలేటి వెంకటేష్, రావుల రామ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి

**జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు**



**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 04 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 64 లక్షల ముదిరాజ్‌లకు ప్రతినిధిగా ఎంపికైన మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరికి మంత్రి పదవి ఇ వ్వాలని ముదిరాజ్ సంఘం జిల్లాఅధ్యక్షుడు సరాఫ్ నాగరాజు కోరారు.సోమవారం సిటిజన్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముది రాజ్‌లకు కాంగ్రెస్‌పార్టీ సముచిత న్యాయం కల్పించి ఎమ్మెల్యే శ్రీహరికి మంత్రి పదవి కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని కోరారు. ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి అత్యధిక మెజార్టీతో గెలిపించిన మక్తల్ నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలకు ముదిరాజ్ కులబంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మిర్చివెంకటయ్య, పట్టణ యువత అధ్యక్షుడు అప్పిరెడ్డిపల్లి రాము, సుభాష్‌రోడ్డు వార్డు అధ్యక్షుడు కొనంగేరి జనార్ధన్, గోవిందు, లక్ష్మీకాంత్, మాజీ ఎంపిటిసి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**బిజినేపల్లి,డిసెంబరు 04 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన ఎపిజివిబి బ్యాంకు తాత్కాలిక ఉద్యోగి కొరడా సత్యనారాయణ (48) గుండెపోటుతో మృతి చెం దారు. బాధిత కుటుంబాన్ని సోమ వారం ఎమ్మెల్సీ కూచుకుల దామో దర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ కిరణ్, వ్యవసాయ సమన్వ య సమితి ఛైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్య క్షుడు మంగివిజయ్ పరామర్శించా రు. సత్యనారాయణ, బ్యాంకు ఉ ద్యోగిగా విధలు నిర్వహిస్తూ అందరితో కలివిడిగా ఉండేవాడని ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మృతుని భార్య రేణుకను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారని ఆయన కుమారులకు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో తిరుపతయ్య, నరెందర్‌గౌడ్, భాషా, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ క్రీడలకు కోయిల్‌కొండ విద్యార్థి ఎంపిక



**కోయిల్‌కొండ,డిసెంబరు 04 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని సిద్దోటం గ్రామానికి చెందిన ఎన్.కృష్ణ మహాత్మ జ్యోతిరావుపూలె గురుకుల పాఠశాలలో నిర్వహించిన టార్గెట్ బాల్ క్రీడల్లో మొయినాబాద్‌లో ఇం టర్ మొదటి సంవత్సరం చదువు తున్న విద్యార్థి ఆసియా ప్రెసిడెంట్ కప్ టార్గెట్ బాల్ పోటీలకు ఎంపిక అయింది. విద్యార్థినిని స్థానిక సర్పం చ్, ఎస్సై శాలువాతో అభినందించా రు.ఈసందర్భంగా వారు మాట్లాడు తూ అంతర్జాతీయ స్థాయి క్రీడలకు కోయిల్‌కొండ విద్యార్థి ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని అన్నారు. అలాగే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాటు చదువులో కూడా రాణించాలన్నారు. క్రీడా పోటీలలో గెలుపొందిన వారు జీవితంలో ఉన్నతంగా ఎదుగుతారని తెలిపారు. ఉన్నతమైన విద్యార్థి తమ ఇష్టమైన రంగంలో రా ణిస్తే సమాజంలో గుర్తింపు పొందుతారని తెలిపారు. ఈనెల నేపాల్ రాజధాని ఖట్మండులో జరిగే ఆసియా ప్రెసిడెంట్ కప్ పోటీలలో 07వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరిగే పోటీలో పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు.

## ప్రతి రౌండ్‌లో బిఆర్‌ఎస్ పార్టీ ఆధిక్యం..

మొదటి పేజీ తరువాయి భాగం..

ఇచ్చి ఎస్‌ఎ సంపత్‌కుమార్‌ను పోటీలో నిలబెట్టి భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. చల్లా వెంకటరామిరెడ్డి బలపర్చినఅభ్యర్థి విజయుడు గెలుపులో ఉండవల్లి మండల టిఆర్‌ఎస్ పార్టీ ఇంఛార్జి సింగిల్‌విండో ఛైర్మన్ గజేంద్రరెడ్డి తన ప్రత్యేకతను చాటుకుని గెలుపులో భాగస్వామ్యమై విజయుడు గెలుపులో కీలకపాత్ర పోషించాడు. విజయుడు గెలుపుకు కృషి చేసిన అన్ని మండలాల నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి అలంపూర్ నియోజకవర్గంలో మొత్తం 21 రౌండ్లు కాగా ప్రతి రౌండ్లో టిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు భారీ మెజార్టీ దక్కించుకున్నారు. బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడుకు 21 రౌండ్లు ముగిసే సరికి 1,04,060 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్‌కుమార్‌కు 73,487, బీఎస్పీ పార్టీ నుంచి పోటీ చేసిన ప్రసన్నకుమార్‌కు 21వ రౌండ్ ముగిసే సరికి 6,036 బిజెపి నుంచి పోటీ చేసిన రాజగోపాల్‌కు 21 రౌండ్లు ముగిసేసరికి 4,630 ఓట్లు సాధించారు.

## వాల్మీకి మహర్షిని అవమానించిన మాజి మంత్రి అందుకే నిరంజన్ రెడ్డి ఓటమి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 4,ప్రభాతవార్త :** రామాయణ గ్రంథ కర్త వాల్మీకి మహర్షి విగ్రహాన్ని వనపర్తి మున్సినల్ కార్యాలయం ముందు ఉంచిన మాజి మంత్రి.నిరంజన్ రెడ్డికి ఓటమి చవి చూశారని ఉద్యమకారుడు.కాంగ్రెస్‌నాయకులు బోయమురళి,తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడిపాలమూరుజిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడులు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అతి పవిత్రమైన రామాయణ గ్రంథాన్ని రచించిన వాల్మీకి మహర్షి విగ్రహాన్ని పార్కులో ప్రతిష్టించుచుండగా,మాజి మంత్రి.నిరంజన్ రెడ్డి తన అధికార బలంతో పోలీసుల చేత అడ్డుకొని మున్సిపల్ కార్యాలయం ముందు అందరూ నడిచే చోట పెట్టి వాల్మీకులను అవమానించారని మండిపడ్డారు. వాల్మీకి,బోయలను ఎస్టీ జాబితాలో చేర్చిలా సహకరించుకుండా బీఆర్‌ఎస్ మాయ మాటలతో మోసం చేసిందన్నారు.వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రమాణస్వీకరం తర్వాత వనపర్తి పాత మున్సిపాలిటీలో ఉన్న మహర్షి విగ్రహాన్ని పాలిటెక్నిక్ ముందు ప్రతిష్టించుకుంటామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో రాములు,మహేష్ నాయుడు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో వాల్మీకి సంఘము నాయకులు

## యువత స్వయం ఉపాధి అవకాశాలను ఎంచుకోవాలి

**మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ కిరణ్**

**బిజినేపల్లి,డిసెంబరు 04 ప్రభాతవార్త :** యువత ఈ రోజుల్లో ఎక్కువగా స్వయం ఉపాధి వైపే వడివడిగా అడుగులు వేస్తున్నారని మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ గంగనమోని కిరణ్ అన్నారు. బిజినేపల్లిలో హిమాలయ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను సోమవారం ప్రారంభించారు. చాలామంది నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి పుస్తకాలతో కుస్తీలు పడుతున్న పరిస్థితి మనం చూస్తూనే ఉంటామన్నారు. కానీ కొందరు యువకులు ఇందుకు భిన్నంగా స్వయం ఉపాధివైపు అడుగులు వేస్తూ తమతో పాటు మరికొంతమందికి ఉపాధి కూడా చూపించే విధంగా ఆలోచించడం అభినందనీయమన్నారు. యువత ఎప్పుడైతే స్వయం ఉపాధి వైపు ఆలోచించడం మొదలు పెడతారో వారి ఆర్థిక అభివృద్ధి కూడా పెరుగుతూ వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగి విజయ్, పులెందర్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, అనిల్‌గౌడ్, భాస్కర్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.



రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ కిరణ్

## అహంకారానికి, ఆత్మగౌరవానికి జరిగిన పోరాటం..

**ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించి ఆత్మ గౌరవాన్ని కాపాడారు.. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు.చీర్ల చందర్**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 4,ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గంలో అహంకారానికి,ఆత్మగౌరవానికి జరిగిన పోరాటంలో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపి ఆత్మ గౌరవాన్ని గెలిపించారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత పదేళ్లుగా కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న ఎక్కడ అధికార పార్టీకి లొంగ కుండా పార్టీ బలోపేతానికి కృషి చేశామని చెప్పారు.వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్నికల్లో అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టిన ప్రజలు లొంగ కుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మేఘా రెడ్డిని గెలిపించారని తెలిపారు.గత నెల 30 తేదీ వరకు కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు కాంగ్రెస్ గెలుపు కోసం ఎంతో కృషి చేశారని,వారికీ పార్టీ తరపున ధన్యవాదములు తెలిపారు.కాంగ్రెస్ 6 గ్యారెంటీలను దశలవారీగా ప్రజలకు చేరేవిధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేత సతీష్,కౌన్సిలర్లు బ్రహ్మం,వెంకటేష్ జయసుధ మధు గౌడ్,సుమిత్ర,యాదగిరి,విభూది నారాయణ,బండారు రాధాకృ ష్ణ,లక్ష్మి రవి యాదవ్,చీర్ల సత్యం సాగర్,కో ఆప్షన్ సభ్యులు ఖైరూన్ బేగం,మాజీ కౌన్సిలర్ చుక్కా రాజు,జయనందం, షఫీ,మురళి,దేవన్న,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు.చీర్ల చందం

## ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ జెండా ఎగురవేశాం

**మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్,ఎత్తం కృష్ణయ్య**

**వీపనగండ్ల,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** కొల్లాపూర్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరావడానికి,జూపల్లి కృష్ణారావు విజయం కోసం కృషి చేసిన వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,అభిమానులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏతం కృష్ణయ్య కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బిఆర్‌ఎస్ ప్రభుత్వం పైన విసుగు పోయిన తెలంగాణ ప్రజలు ఓటు అనే ఆయుధంతో జూపల్లి కృష్ణారావును ఎమ్మెల్యేగా 28981 ఓట్లు మెజారిటీతో గెలిపించి బిఆర్‌ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని అదేవిధంగా అమలుకు సాధ్యం కానీ మేనిఫెస్టో ప్రజలను మోసం చేయాలని మరోసారి ప్రయత్నించిన బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రజల తెలివితేటలతో ఇంటికి సాగనంపారని తెలియజేశారు.ప్రజలను ప్రత్యేకంగా గుర్తు చేసుకుంటారని,మండలాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని నమ్మకం ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకరం చేస్తున్న ఎనుముల రేవంత్ రెడ్డికి వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు.గెలుపు ఓటములు సహజమని అన్ని పార్టీలకు చెందిన ప్రజలు అందరూ కలిసిమెలిసి ఉండాలని ప్రజలను ఉద్దేశించి అన్నారు.



గోదల బీరయ్య యాదవ్,ఏతం కృష్ణయ్య

## అలంపూర్ నూతన ఎమ్మెల్యే విజయుడుకు శుభాకాంక్షల వెల్లువ..

**జోగులాంబ అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్సీ చల్లా ఎమ్మెల్యే విజయుడు**

**ఇటిక్యాల,డిసెంబరు 04 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం నుండి బిఆర్‌ఎస్ పార్టీ తరపున నూతన ఎమ్మెల్యే విజయుడు ఆది వారం జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో భారీ మెజార్టీతో అలంపూర్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ నేపథ్యంలోనే సోమవారం అ లంపూర్‌లోని జోగులాంబ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డితో కలిసి అలంపూర్ కొత్త ఎమ్మెల్యే విజయుడు ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ చిన్నకృష్ణ నాయుడు అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అంజేశారు. అదేవిధంగా నూతన ఎమ్మెల్యే విజ యుడును మండల జడ్పీటిసి హనుమంతురెడ్డి, అలంపూర్ మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్



అమ్మవారి ఆలయ సన్నిధిలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అలంపూర్ నూతన ఎమ్మెల్యే విజయుడు



నూతన ఎమ్మెల్యే విజయుడును కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల జడ్పీటిసి, మాజీ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రాందేవ్‌రెడ్డి

రామ్‌దేవ్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ రంగారెడ్డి, సర్పంచ్ రవిందర్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, నాగబలిమి, వెంకట్రాంరెడ్డి, తిమ్మారెడ్డి, రామన్‌గౌడ్, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పెద్ద ఎత్తున తరలివెళ్లి ఎమ్మెల్యే విజయుడుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ విధంగా నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి సీనియర్ నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసులు, వరన్నగౌడ్, సత్యరెడ్డి, కురవ పుల్లయ్య తదితరులు సన్మానించి బొకేలు అందజేశారు. కొత్త ఎమ్మెల్యే విజయుడును కలిసేందుకు ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి నివాసానికి నాయకులు, కార్యకర్తలు చేరుకోవడంతో కార్యకర్తలతో సందడిగా మారింది.

## నూతన ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు అశోక్

**కోయిల్‌కొండ,డిసెంబరు 04 ప్రభాతవార్త :** నారాయణపేట ని యోజకవర్గ శాసనసభ సభ్యురాలిగా ఎంపికైన పర్ణికరెడ్డికి, నియో జకవర్గ ప్రజలకు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మందిప~ల్లి అశోక్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఎమ్మెల్యే అన్నిరంగాలలో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తొలిసారి..అధ్యక్షా..!

**- 9మంది అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా శాసనసభకు..**

**- బీఆర్‌ఎస్ నుంచి ఒకరు..కాంగ్రెస్ నుంచి 8మంది..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరులో కాంగ్రెస్ విజయఢంకా మోగించిన సంగతి తెలిసిందే. అయితే ఉమ్మడి పాలమూరులోని తొలిసారి ఎమ్మెల్యే అభ్యర్థులుగా 9మంది ఎన్నికయ్యారు. అసెంబ్లీకి ఉమ్మడి జిల్లా నుంచి తొమ్మిది మంది అడుగుపెట్టనున్నారు. అందులో 8మంది కాంగ్రెస్ అభ్యర్థులు ఉండగా, ఒకరు బీఆర్‌ఎస్ అభ్యర్థి ఉన్నారు. మక్తల్ వాకిటి శ్రీహరి, నారాయణపేట నుంచి పర్ణికారెడ్డి, దేవరకద్ర నుంచి జి మధుసూదన్‌రెడ్డి, జడ్చర్ల నుంచి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ నుంచి కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి, కల్వకుర్తి నుంచి కసిరెడ్డి నారాయణరెడ్డి, షాద్‌నగర్ నుంచి వీర్లపల్లి శంకర్, వనపర్తి నుంచి మేఘారెడ్డి ఎనిమిది మంది కాంగ్రెస్ అభ్యర్థులు అధికార పక్షంలో ఉండనుండగా, అలంపూర్ నియోజకవర్గానికి చెందిన విజయుడు బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ప్రతిపక్షంలో ఉండనున్నారు. అయితే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇప్పటికే 2016లో ఎమ్మెల్సీగా గెలుపొంది శాసనమండలిలో అడుగు పెట్టగా, శాసనసభ్యుడిగా మాత్రం తొలిసారి శాసనభలో అడుగుపెట్టనున్నారు.

**తొలిసారి శాసనలో అడుగుపెట్టనున్న ఎమ్మెల్యేలు**

| అసెంబ్లీ నియోజకవర్గం | గెలిచిన అభ్యర్థి | పార్టీ |
|---|---|---|
| జడ్చర్ల | జనంపల్లి అనిరుధ్‌రెడ్డి | కాంగ్రెస్ |
| దేవరకద్ర | జి మధుసూదన్‌రెడ్డి | కాంగ్రెస్ |
| నాగర్‌కర్నూల్ | కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి | కాంగ్రెస్ |
| కల్వకుర్తి | కసిరెడ్డి నారాయణరెడ్డి | కాంగ్రెస్ |
| వనపర్తి | మేఘారెడ్డి | కాంగ్రెస్ |
| నారాయణపేట | పర్ణికారెడ్డి | కాంగ్రెస్ |
| మక్తల్ | వాకిటి శ్రీహరి | కాంగ్రెస్ |
| షాద్‌నగర్ | వీర్లపల్లి శంకర్ | కాంగ్రెస్ |
| అలంపూర్ | విజేయుడు | బీఆర్‌ఎస్ |

## కళాకారులకు సన్మానం..



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలోని విద్యానగర్ కాలనీలోని విశ్రాంతి భవనంలో ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంగీత విభావరి నిర్వహించారు. అలనాటి ఘంటసాల మధురతీతాలను జ్ఞప్తికి తెచ్చుకుని మానసిక ఆనందాన్ని పొందారు. ఈ సందర్భంగా సంగీతమాస్టారు నర్సింహులు గౌడ్, రాధాకుమార్, బాలస్వామి, బి వెంకటేశ్వర్లు,సంస్కార భారతి ఆధ్వర్యంలో రాధాకృష్ణ కళాకారులను సన్మానించారు.

## పంతం నెగ్గించుకున్న చల్లా వెంకట్రామిరెడ్డి

**అలంపూర్,డిసెంబరు 04 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ చల్లా వెంకటరాంరెడ్డి బలపరిచిన టిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడుని తన పంతం నెగ్గించుకుని విజయం సాధించారు. అలంపూర్ నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి మూడోసారి తన బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో 30,457 ఓట్లు సాధించి గెలిపించుకుని విజయం సాధించారు. 2004లో అలంపూర్ నియోజకవర్గంలో మొదటిసారి చల్లా వెంకట్రామిరెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఓటీచేసి గెలిచారు. ఆ తర్వాత అలంపూర్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో చల్లా వెంకటరామిరెడ్డికి అవకాశం లేక పోవడంతో తను బలపరిచిన అభ్యర్థి వి.ఎం అబ్రహాంను అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగింది. ఆ తర్వాత చల్లా వెంకటరామరెడ్డి మరో వ్యక్తికి అవకాశం ఇచ్చి ఎస్‌ఎ సంపత్‌కుమార్‌ను పోటీలో నిలబెట్టి భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. చల్లా వెంకటరామిరెడ్డి బలపర్చినఅభ్యర్థి విజయుడు గెలుపులో ఉండవల్లి మండల టిఆర్‌ఎస్ పార్టీ ఇంఛార్జి సింగిల్‌విండో ఛైర్మన్ గజేంద్రరెడ్డి తన ప్రత్యేకతను చాటుకుని గెలుపులో భాగస్వామ్యమై విజయుడు గెలుపులో కీలకపాత్ర పోషించాడు. విజయుడు గెలుపుకు కృషి చేసిన అన్ని మండలాల నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి అలంపూర్ నియోజకవర్గంలో మొత్తం 21 రౌండ్లు కాగా ప్రతి రౌండ్లో టిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు భారీ మెజార్టీ దక్కించుకున్నారు. బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడుకు 21 రౌండ్లు ముగిసే సరికి 1,04,060 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్‌కుమార్‌కు 73,487, బీఎస్పీ పార్టీ నుంచి పోటీ చేసిన ప్రసన్నకుమార్‌కు 21వ రౌండ్ ముగిసే సరికి 6,036 బిజెపి నుంచి పోటీ చేసిన రాజగోపాల్‌కు 21 రౌండ్లు ముగిసేసరికి 4,630 ఓట్లు సాధించారు.

## పలు గ్రామాలలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

**వీపనగండ్ల,డిసెంబర్ 5,ప్రభాతవార్త :** డిసెంబర్ 3న జరిగిన అసెంబ్లీ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ తర్వాత కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు 28981 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని అన్ని గ్రామాలలో విజయోత్సవ సంబరాలు సోమవారం చేసుకోవడం జరిగింది.వీపనగండ్ల లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీరయ్య యాదవ్,రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.కల్వరాల గ్రామంలో వెంకటరాజా,చక్ర వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నరసింహ,ఎండి అఖిల్,మధుగని నరసింహ ఆధ్వర్యంలో బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు.మండల కేంద్రంలోని అన్ని గ్రామాల కన్నా కాంగ్రెస్ పార్టీకి 735 ఆదిక్యతను ఇచ్చిన కల్వరాల గ్రామ ప్రజలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు అని గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు.

